మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

సోమవారం 20 జనవరి 2025 పేజీలు 8

# అర్హులందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు

## - గ్రామ సభలలో దరఖాస్తుల స్వీకరణ
## - రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ
## - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డ్ లు అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. రేషన్ కార్డుల జారీ ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరం ప్రక్రియని, చివరి లబ్ధిదారుల వరకు అందిస్తామని అన్నారు. ఇందులో ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించాలని కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. ప్రస్తుతం ప్రచారంలో ఉన్న రేషన్ కార్డ్ ల లబ్ధిదారుల జాబిత కులగణన (సామాజిక) సర్వే ఆదారంగా తయారు చేసిందని ఇది తుది జాబితా కాదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26వ తేదీ నుంచి ప్రతిష్టాత్మకంగా నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టబోతుందని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా కూడా కొత్త రేషన్ కార్డులకు లేదా కొత్త సభ్యుల చేర్పులకై దరఖాస్తులు కూడా స్వీకరించడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే గతంలో జరిగిన ప్రజాపాలన సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుజాబితాలో అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పురోగతిలో ఉందని ఆమె తెలిపారు. ఈనెల 26 ప్రారంభించే నాలుగు పథకాలపై 21వ తేదీ నుండి ప్రారంభమయ్యే గ్రామసభల్లో ప్రజా అభిప్రాయలు/ ఫీడ్ బ్యాక్ లను తీసుకోవడంతో పాటు ఈ గ్రామ సభలు, ప్రజా పాలన సేవా కేంద్రాలలో కొత్తగా తీసుకున్న దరఖాస్తులు, ఎం డి ఒ కార్యాలయంలో ఇప్పటికే ఉన్న దరఖాస్తులను తగు రితీలో పరిశీలించిన తర్వాత మాత్రమే అర్హులైన లబ్ధిదారుల తుది జాబితాను ప్రకటించడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. అర్హులైన తుది జాబితాలను ప్రకటించడానికి ప్రభుత్వం తదుపరి ఉత్తర్వులు జారీచేయడం జరుగుతుందని తెలియ చేశారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. రేషన్ కార్డుల మంజూరికి గాను దరఖాస్తులను స్వీకరించే ప్రక్రియ నిరంతరం కొన సాగుతుందని ఆమె స్పష్టం చేశారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతీ భూమికి రైతు భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. . ఉపాధి హామీ పథకంలో కనీసం ఇరవై రోజుల పాటు




కూలి పనికి వెళ్లిన వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింప చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ కుటుంబంలో మహిళల బ్యాంకు కాతాలకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొత్తాన్నిబదిలీ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇటీవల మున్సిపాలిటీలలో కలిసిన గ్రామాల్లో 2023 -24 లో జరిగిన ఉపాధి హామీ పనుల జాబితాను పరిగణనలో తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.

గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు

ఈనెల 21 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు . గతం లో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభల మాదిరిగానే 21 నుండి జరిగే గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# పోలీస్ సేవల పై ప్రజలు తమ అభిప్రాయాన్ని తెలియ చేయండి ...

## - జిల్లా ఎస్పీ డి.జానకి...



**మహబూబ్ నగర్ క్రైమ్ మేజర్ న్యూస్:** పోలీస్ సేవల పై ప్రజలు తమ అభిప్రాయాన్ని తెలియజేసేందుకు ఏర్పాటు చేసినా క్యూ.ఆర్ కోడ్ స్కాన్ లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ జానకి ప్రజలకు సూచించారు. ప్రజలు తమకు అందుతున్న పోలీస్ సేవలగురించి తమ అభిప్రాయం తెలియజేసేందుకు క్యూ.ఆర్ కోడ్ స్టికర్స్ లను జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ లలో, సర్కిల్,డి.ఎస్పి జిల్లా పోలీస్ కార్యాలయం లలో ఏర్పాటు చేయడం జరిగిందనీ, పోలీస్ స్టేషన్ కు వెల్లిన ప్రజలు వారికి అందుతున్న పోలీస్ సేవల గురించి ఐదు అంశాలు ఫిర్యాదులు, పిటిషన్, ఎఫ్ఐఆర్, ఈ చాలన్ ట్రాఫిక్ ఉల్లంఘనలు, పాస్ పోర్ట్ ధ్రువీకరణ, ఇతర అంశాలలో తమ అభిప్రాయాన్ని స్వచ్ఛందంగా క్యూ.ఆర్ కోడ్ (%https://qr.me-qr.com/aZMTxHDm%) స్కాన్ చేసి అభిప్రాయాలు తెలియజేయాలని, జిల్లా ప్రజలు ఈ క్యూ.ఆర్ కోడ్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వేమన సాహిత్యం నేటి తరానికి ఆదర్శం

## - మాజీ సర్పంచ్ తాన్య నాయక్

**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ఆదివారం శ్రీశ్రీశ్రీ వేమన యోగీశ్వరులు (వేమారెడ్డి) 373 వ జయంతి సందర్భంగా మాజీ సర్పంచ్ తాన్య నాయక్ చేతుల మీదుగా వేమన్న విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని అన్ని సమస్యలను భిన్న కోణాల నుంచి దర్శించి వాటిని తన పద్యాలలో ప్రదర్శించిన వేమన సాహిత్యం నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందని మాజీ సర్పంచ్ తాన్య నాయక్ పేర్కొన్నారు. కుటుంబ వ్యవస్థలోని లోటుపాట్లు, సామాజిక వ్యవస్థ మీద వేమన తన కలం ద్వారా తెలియపరచాలన్నారు. మతం పేరిట సామాన్యులకు జరిగే మోసాలు నిలదీశారని అన్నారు. ప్రజా కవి గొప్ప మానవతావాది అయినా వేమన పద్యాలు సమాజానికి మార్గదర్శకాలు వంటివని వారంతా కొనియాడారు. వేమన్న పద్యాల్లో సమస్యలకు పరిష్కారం కనిపిస్తుందన్నారు. వేమన సాహిత్యం, అందులోని ప్రాధాన్యతను యువతకు చేర్చాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. స్వామి ప్రబోధానంద యోగీశ్వరు రచించిన నిగుడుత్వ బోధిని వేమన పద్యాల గురించి గుర్తు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జయరాం నాయక్, రాము, శేఖర్, అజయ్, వీరేష్, వెంకటేష్ రెడ్డి, నరసింహ, శశి, శివ, చిట్టెమ్మ, సౌమ్య, ఇందుశ్రీ, మధులత, దేవి తదితరులు పాల్గొన్నారు.





# అర్హులు అందరికీ రేషన్ కార్డులు ఇస్తాము

## - దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** అర్హులందరికీ ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇష్టం పంచాయతీలకు పంపింది తుది జాబితా కాదు. పేర్లు రానోళ్లు ఎవరూ ఆందోళన చెందొద్దు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ. రేషన్ కార్డుల జారీపై దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి కీలక ప్రకటన చేశారు, ఇందిరమ్మ ఇండ్ల పథకం, రేషన్ కార్డుల జారీ ఒక నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. కొత్త రేషన్ కార్డుల జాబితాలో పేర్లు రానివారు ఆందోళన చెందవద్దని సూచించారు. నియోజకవర్గంలోని అర్హులందరికీ కార్డులు ఇచ్చే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని వెల్లడించారు. ప్రస్తుత జాబితాలో అర్హులైనవారికి రేషన్ కార్డులు రాకపోతే, వారు ఈనెల 21 నుండి 24 తారీకు వరకు జరిగే గ్రామ సభల్లో మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ నిరభ్యంతరంగా రేషన్ కార్డులు అందజేస్తామని భరోసా ఇచ్చారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
20 జనవరి 2025

## టీయూడబ్ల్యూజే(ఐజేయూ) అచ్చంపేట డివిజన్ అధ్యక్షుడిగా సాయిబాబు



**అచ్చంపేట. మేజర్ న్యూస్:** అచ్చంపేట డివిజన్ టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నూతన కమిటీని రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్, జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాములునాయక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్ణయ్య, శ్యాంసుందర్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రేసోజు సాయిబాబు, ప్రధాన కార్యదర్శిగా కొండపల్లి వెంకటయ్య, కోశాధికారిగా లక్ష్మీపతి, ఉపాధ్యక్షులుగా ప్రభాకర్, వెంకటేష్, తాహేర్, హరీష్, సహాయ కార్యదర్శులుగా రాములునాయక్, రవీందర్, సాధిక్, గౌరవాధ్యక్షులుగా శ్రీనివాసరావు, రాజు, వెంకటేష్, గౌరవ సలహాదారులుగా బాల్‌రాజు, శేఖర్, ప్రచార కార్యదర్శులుగా ఎగ్బాల్, సహజానందం, మండలాల కన్వీనర్లుగా ఆంజనేయులు(అచ్చంపేట), నిరంజన్‌గౌడ్(బల్మూర్), ప్రవీణ్(పదర), బుచ్చయ్య(అమ్రాబాద్), బాలరాజు(ఉప్పునుంతల), శంకర్‌నాయక్(లింగాల), నరేష్(చారగొండ), నరేష్(వంగూరు)లను ఎన్నుకున్నారు. నూతన కమిటీకి పలువురు పాత్రికేయులు శుభాకాంక్షలు తెలిపారు.

## వడ్డెర సంఘం నియోజవర్గ అధ్యక్షుడిగా ఆంజనేయులు..



**వెల్దండ. మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన వరికుప్పల ఆంజనేయులు కల్వకుర్తి నియోజకవర్గం నూతన వడ్డెర సంఘం అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఈ మేరకు తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు .శివరాత్రి అయిలమల్లు లు నూతన అధ్యక్షునిగా ఆంజనేయులుకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వరికుప్పల ఆంజనేయులు మాట్లాడుతూ. రాష్ట్రంలో పార్టీలు మారుతున్న . పాలకులు మారుతున్న వడ్డెర్ల కులస్తుల బతుకులో ఎలాంటి మార్పు రావడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలో సుమారు 20వేల పైచిలుకు ఉన్న వడ్డెర్లను చైతన్యపరిచి వడ్డెర ఎస్టీ సాధన ఉద్యమానికి సిద్ధమయ్యే విధంగా పనిచేస్తారని అందుకు కులస్తులు సహకరించాలని కోరారు. నియోజకవర్గ అధ్యక్షునిగా అవకాశం కల్పించిన రాష్ట్ర కమిటీ సభ్యులకు .జిల్లా కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లవేళలా కులస్తుల సమస్యల పట్ల అప్రమత్తంగా ఉంటూ వారి సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గణేష్, జిల్లా ఉపాధ్యక్షులుదేరంగుల శ్రీను, కల్వకుర్తి మండల అధ్యక్షుడు జరిపేటి గణేష్. కల్వకుర్తి పట్టణ అధ్యక్షురాలు సంపంగి శారద. కార్యదర్శి దేరంగుల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకల్లో మాజీమంత్రి లక్ష్మారెడ్డి



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొల్లూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు డప్పు బాలకృష్ణయ్య మనుమరాలు మొదటి జన్మదిన సందర్భంగా మాజీ మంత్రివర్యులు లక్ష్మారెడ్డి హాజరై చిన్నారిని దీవించారు. ఈకార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ యాదయ్య,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మాడెమోని నరసింహులు,మాజీ జెడ్పిటిసి రవీందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ శ్రీనివాస్,నవాబుపేట్ మాజీ సర్పంచ్ గోపాల్ గౌడ్,బిఆర్ఎస్ యువత అధ్యక్షులు మెండే శ్రీను,ప్రధాన కార్యదర్శి రఘు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కురువ, మల్లప్ప మృతి పార్థివ దేహానికి నివాళులర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్న స్నేహితులు



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పర్దిపూర్ గ్రామానికి చెందిన స్నేహితుడు కురువ మల్లప్ప ఆదివారం మృతి చెందడం జరిగింది చిన్న చింతకుంట మండల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10,వ, తరగతి వరకు మాతోపాటు విద్యాభ్యాసం చేసిన మిత్రుడు మల్లప్ప మృతి చెందడం చాలా బాధాకరం పార్థివ దేహానికి 1990 పదో తరగతి క్లాస్మెంట్ లు కురువ రమేష్, ఆత్మకూరు, వైస్ ఎంపీపీ ఆరేపల్లి, కోటేశ్వర్, పోలీస్ కానిస్టేబుల్ గోవర్ధన్ ,చింతకాయల వేణుగోపాల్ ,మండల విలేకరుల సంఘం అధ్యక్షులు, సి ప్రేమ్ కుమార్ ,వై జ్ఞానేశ్వర్ శెట్టి, అంత్యక్రియలలో పాల్గొని నివాళులు అర్పించారు.

## లక్ష డబ్బులు వేయి గొంతులు ఏకం కావాలి..



**కోస్గి మేజర్ న్యూస్:** ఏ బి సి డి వర్గీకరణ అమలు చేసే విధంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు తెలంగాణ ప్రభుత్వం ఏబిసిడి వర్గీకరణ చేపట్టి మాదిగలకు రావాల్సిన వాటా తక్షణమే అమలు చేయాలని వేయి గొంతుకలు లక్ష డబ్బులు అనే కార్యక్రమాన్నీ విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు కళ్యాణ్ మాదిగ కోరారు.ఆదివారం కోస్గి పట్టణంలో సమావేశమై లక్ష డబ్బులు,వేయి గొంతులు ఏకం కావాలనే కార్యక్రమం ఫిబ్రవరి7న హైదరాబాద్ లో కొనసాగే కార్యక్రమానికి మాదిగలు అందరూ పెద్దఎత్తున తరలి రావాలని అన్నారు.ఏ బి సి డి వర్గీకరణ కు మాదిగలు అందరూ ఏకం కావాలని హైదరాబాద్ లో నిర్వహించే సమావేశాన్నివిజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రమోద్, బుర్రగళ్ల కృష్ణ, వివిధ గ్రామాలకు చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మనిషి శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం కోసం క్రీడలు ఎంతో దోహదపడతాయి

### - మాజీ బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ జానంపేట విష్ణు వర్ధన్ నాయుడు





**పెద్దమందడి మేజర్ న్యూస్ :** పెద్దమందడి మండలం జగత్ పల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సమయంలో గత 10 సంవత్సరాల నుండి షటిల్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న షటిల్ టోర్నమెంట్స్ గ్రామస్తులందరికీ స్ఫూర్తిదాయకం. ప్రతి ఏటా నిర్వహించే షటిల్ టోర్నమెంట్స్ బహుమతి ప్రధానోత్సవానికి ఆహ్వానించిన షటిల్ యూత్ సభ్యులందరికీ ధన్యవాదాలు. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ పాలుపంచుకునే ఇటువంటి కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషకరంగా ఉంది. గ్రామస్తులందరూ కలిసి ఇటువంటి క్రీడలను ప్రోత్సహించడం వలన యువత చెడు మార్గాలకు వెళ్లకుండా, సెల్ ఫోన్ లోకి బందీలు కాకుండా వారి దృష్టిని క్రీడల వైపు మళ్ళించాలి. జగత్ పల్లి లో ఉన్న అరకోర సదుపాయాల వల్ల చాలామంది యువకులు క్రీడల వైపు మొగ్గు చూపటం లేదు కాబట్టి జగత్ పల్లి గ్రామంలో ఇండోర్ మరియు అవుట్ డోర్ స్టేడియం నిర్మించడానికి అందరము కలిసి పనిచేద్దాం. అద్భుత నైపుణ్యం గల క్రీడాకారులను ప్రోత్సహించి వారి ఉన్నత స్థానాల కొరకు వెళ్లేటట్లు గ్రామ పెద్దలు ప్రోత్సహించగలరని మనకు ఉన్నంతలో సదుపాయాలను కల్పించి వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించలని మాజీ బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ జానంపేట విష్ణువర్ధన్ నాయుడు కోరారు ఈ షటిల్ టోర్నమెంట్ లో మొదటి బహుమతిని వెంకటస్వామి టీచర్ మరియు ప్రింటింగ్ ప్రెస్ రాములు గెలుచుకున్నారు.ఈ టోర్నమెంట్ నిర్వహించిన టోర్నమెంట్ ఆర్గనైజర్స్ చంద్రుడు టీచర్,వెంకట స్వామి టీచర్ , బాలకృష్ణ టీచర్ , ప్రింటింగ్ ప్రెస్ రాములు నరేష్ ,మధు,కానిస్టేబుల్ వెంకటేష్,గణేష్ అందరికీ క్రీడాలను ప్రోత్సహిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సి.పెంటయ్య యాదవ్ , గట్టు యాదవ్ , మాజీ సర్పంచ్ మద్దిలేటి , కుమార్ యాదవ్, బి రాములు,మాజీ ఎంపిటిసి కురుమయ్య , రామకృష్ణ,చంద్రయ్య ,మేస్త్రి చంద్రయ్య ,వెంకట్ రాములు ,శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## చిన్ననాటి మధురమైన జ్ఞాపకాలు మరువలేనివి

### - ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





**దేవరకద్ర, మేజర్ న్యూస్ :** కౌకుంట్ల మండల జడ్పీహెచ్ఎస్ 1998-99 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నాడు. నిర్వహించారు. 6 నుంచి 10వ తరగతి వరకు చదివిన విద్యార్థులు 25 ఏళ్ల తర్వాత సిల్వర్ జూబ్లీ వేడుకలు ఒక్కచోట కలుసుకొని, ఒకరికొకరు యోగాక్షేమాలు తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు చేసుకున్నారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ చదువుతో ఈరోజు వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపారు. అలాంటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. 25 ఏళ్ల తర్వాత కలిసిన వారందరూ వయస్సు ,హోదను, మరచి రారా, పోరా, అంటూ పగలంతా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాలు గడిచినా విద్యార్థులు తమపై చూపుతున్న ఆదరణ, అభిమానం, మరువలేమన్నారు. వారి ప్రేమ, అనురాగం, ముందు ఏది వెల కట్టలేమన్నారు.అనంతరం విద్యను నేర్పించిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణ్ చందర్, రామ్ రెడ్డి, జగదీశ్వరయ్య, రామ శర్మ, అబ్దుల్ ఘని ,భాగ్యరేఖ, విజయ్ కుమార్, వెంకటస్వామి, సుజాత మధుసూదన్, ఆర్గనైజర్స్ పాపిగాని గోవిందు, చంద్రశేఖర్, మరియు పూర్వ విద్యార్థుల మిత్ర బృందం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### - గోల్డెన్ జూబ్లీ వేడుకలు వచ్చేజరుపుకున్న పూర్వపు విద్యార్థులు






**కోయిల్ కొండ మేజర్ న్యూస్ :** నాటి బాల్యమిత్రులు ఒ అన్కే వేదిక దగ్గర చేరిన వేళ... ఆప్యాయతతో పలకరింపులు.... ఆరోగ్య క్షేమ సమాచారాల గురించి తెలుసుకోవడం... సుదీర్ఘ కాలం తర్వాత కలుసుకున్న పూర్వపు విద్యార్థులు ఆలింగనం చేసుకుంటూ... ఆనంద భాష్పాలు రాలుచుతూ... నాటి బాల్యమిత్రులు కొంతమంది ఉద్యోగాల్లో రాణిస్తూ పదవి విరమణ చేసిన వారు కొంతమంది ఉంటే, మరికొంతమంది, రాజకీయ రంగాలలో దూసుకుపోయి ప్రజా ప్రతినిధులుగా ప్రజలకు సేవలు అందిస్తూ... మరికొంతమంది వ్యాపారాలలో స్థిరపడుతూ జీవన గమ్యాన్ని కొన సాగిస్తూ ఓకే వేదిక దగ్గర చేరుకున్న 1975- 1976 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వపు విద్యార్థులు మండలంలోని గార్లపాడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఆదివారం గోల్డెన్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అపూర్వ కలయికతో ఆత్మీయ సమ్మేళనం గావించి తమకు విద్య నందించిన పూర్వపు ఉపాధ్యాయుల కు పాదాభివందనాలు చేస్తూ పూలమాలలతో, శాలువాలతో ఘన సన్మానం చేశారు. బాల్యంలో చదువుకున్న పూర్వపు విద్యార్థులంతా ఓకే వేదిక దగ్గర చేరుకున్న సందర్భంగా గత స్మృతులను నెమరు వేసుకున్నారు. తమకు విద్యనందించిన పాఠశాలకు బీరువాను ప్రధానం చేశారు. ఇట్టి కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు సబిత, జయమ్మ, యాదమ్మ, ప్రేమలీల, శోభ, లలిత, భాగ్యమ్మ, సుమతి, డి వెంకట్ రెడ్డి, శ్రీనయ్య, భీమన్న, పాండరి, చెన్నప్ప, డాక్టర్ రామ్ రెడ్డి, పి వెంకట్ రెడ్డి, షబ్బీర్, ఉమర్, రాములు, కోటయ్య, నారాయణ తదితరులు ఉన్నారు.

## పారదర్శకంగా సర్వేలు నిర్వహించాలి - ఆర్ డి ఓ కె సురేష్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సంక్షేమ పథకాలను అధికారులు, సర్వే సిబ్బంది గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా కి మరియు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మరియు నూతన రేషన్ కార్డ్స్ కి సంబంధించిన సర్వే విధానాన్ని పారదర్శకంగా నిర్వహించాలని నాగర్ కర్నూల్ ఆర్డీవో కే సురేష్ అన్నారు. ఆదివారం సాయంత్రం మండల పరిధిలోని పెద్దూరు గట్టునులకుదురు గ్రామాలలో వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజమైన లబ్ధిదారులను త్వరితగతిన ఎంపిక చేయాలని సూచించారు. ఆయా క్లాస్టర్స్ ప్రత్యేక అధికారులు మండల పరిధిలోని పెద్దూరు, బొప్పల్లి, గడ్డంపల్లి, గట్టునెల్లికుదురు తదితర గ్రామాలలో తమ టీం తో కలిసి క్షేత్ర స్థాయిలో సర్వే చేస్తున్న విధానాన్ని పరిశీలించి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రామ్ లాల్, తాసిల్దార్ జాకిర్ అలీ, ఆర్ ఐ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తరణ అధికారులు పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఉపసర్పంచ్ టి. మల్లప్ప మృతి

### పరామర్శించి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే, ఆల



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** చిన్న చింతకుంట మండల పరిధిలోని పర్దిపూర్ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ బి ఆర్ ఎస్ నాయకుడు టి మల్లప్ప ఆదివారం మృతి చెందాడు ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పర్దిపూర్ గ్రామానికి చేరుకొని మల్లప్ప భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కష్ట సమయంలో నే ధైర్యంగా ఉండాలని ఆయన అన్నారు. పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కోట రాములు మాజీ సర్పంచులు కోట సుప్రియ, మోహన్ గౌడ్ బిఆర్ఎస్ నాయకులు వట్టెం రాము లంకాల రాఘవేందర్ రెడ్డి సురేందర్ నాయక్ శ్రీనివాస్ గౌడ్ టి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

### కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే మెగా రెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన ఉప్పరి శంకరయ్య హైదరాబాద్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకుని పరామర్శించారు ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని ధైర్యం చెప్పారు ఎమ్మెల్యే వెంట మండల ఇన్చార్జి సత్య శిలారెడ్డి మాజీ సర్పంచి లోకా రెడ్డి గంధం వంశీకృష్ణ అంకుర్ నరసింహ తిరుపతి వెంకటయ్య కృష్ణయ్య సాయిలు హుస్సేన్ రాజేందర్ శ్రీను పాల్గొన్నారు.

### నేడు వనపర్తి లో బీజేపీ సంవిధాన్ అభియాన్ కార్యశాలను విజయవంతం చేద్దాం బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు





**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా మరియు రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు 75వ భారత రాజ్యాంగ వార్షికోత్సవం పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా జనవరి 11 నుండి 25వ తేదీ వరకు సంవిధాన్ అభియాన్ కార్యక్రమాలలో భాగంగా సోమవారం సంవిధాన్ అభియాన్ కార్యాశాల నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యశాలలో గణతంత్ర దినోత్సవం వరకు బిజెపి చేపట్టబోయే ప్రచార కార్యక్రమాలపై మార్గ నిర్దేశం చేయడానికి బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని కావున ఈ సమావేశానికి బిజెపి రాష్ట్ర పదాధికారులు జిల్లా మరియు మండల అభియాన్ కమిటీ సభ్యులను జిల్లా పదాధికారులు నూతన మరియు పూర్వ మండల అధ్యక్షులు పాల్గొని కార్యశాలను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు పిలుపునిచ్చారు.

## బాకీ పడ్డ రైతు భరోసా, రుణమాఫీ ఇచ్చేవరకు వదిలిపెట్టం : కుర్వ పల్లయ్య

### - సర్పంచ్ ఎన్నికల్లో గల్లపట్టి అడుగుతాం



**ఐజ మేజర్ న్యూస్ :** ఆదివారం అలంపూర్ నియోజకవర్గం ఐజ మున్సిపాలిటీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లాడుతూ నాడు నాట్లప్పుడు, నేడు ఓట్లప్పుడు రైతుబంధు అంటూ ప్రజలను ఆశ చూపి ఓటు దొండుకోవాలని చూస్తే పల్లెల్లో ఉండే మా మహిళలు చేటలు తీసుకోవాల్సి వస్తుందని కురువ పల్లయ్య అన్నారు. తెలంగాణలో గ్యారెంటీలన్నీ అమలు చేస్తామని ఢిల్లీకి పోయి రేవంత్ రెడ్డి చెప్పడం పెద్ద జోక్ అని తెలంగాణను ఉద్ధరించలేనివాడు ఢిల్లీని ఉద్ధరిస్తాడా? రైతులకు రుణమాఫీ చేయకుండగా, రైతు భరోసా ఇవ్వకుండా, ఆడబిడ్డలకు నెలకు 2500 చొప్పున ఖాతాలో వేయకుండా, 4 వేల పింఛను వేయకుండా స్థానిక ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను గల పట్టుకొని అడుగుతాం అని అన్నారు. ఆరు గ్యారెంటీలు ఏడికి పోయిన అవని నిలదీసే పరిస్థితి కచ్చితంగా వస్తుందని అన్నారు. తెలంగాణలో ఆరు గ్యారెంటీలలో అర గ్యారెంటీని కూడా అమలు చేయని సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి అక్కడ గ్యారెంటీలు అమలు చేసే బాధ్యత తనదని చెప్పడం ఈ ఏడాది పెద్ద జోక్ అని అన్నారు. తల్లికి అన్నం పెట్టినోడు పిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తానని చెప్పిన చందంగా రేవంత్ వైఖరి ఉన్నది. కుట్లో రాయితీయానోడు ఏట్ల రాయిని తిస్తానని చెప్తే తెలంగాణలో నమ్మే వాళ్ళు ఎవరు లేరు. కెసిఆర్ పాలనలో నాట్లు వేసేటప్పుడు రైతుబంధు పైసలు పడితే, కాంగ్రెస్ పాలనలో ఓట్లప్పుడు మాత్రమే వేయడం రైతులను మోసగించడమే అధికారంలోకి రాగానే రెండు లక్షల రుణమాఫీ, ఎకరాకు 15 వేల రైతు భరోసా ఇస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు నిస్సిగ్గుగా మాట మార్చడం రేవంత్ రెడ్డి వక్రబుద్ధి బయటపడింది అని అన్నారు. భవిష్యత్తులో నువ్వు ఇచ్చిన హామీ రుణమాఫీ రైతు భరోసా కచ్చితంగా వేసే విధంగా మెడలు పంచుతాం లేని పక్షంలో నిన్ను స్థానిక ఎలక్షన్లలో తిరగనియ్యకుండగా గల్ల పట్టి అడుగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి టౌన్ ప్రెసిడెంట్ మాల వీరేష్, మాజీ ప్రెసిడెంట్ కురువ విరేష్, మాధవ్ రాముడు తదితరులు ఉన్నారు.

## వాహనాలకు నెంబర్ ప్లేట్లు తప్పనిసరి ఉండాలి. - మక్తల్ సిఐ చంద్రశేఖర్.



**మక్తల్ మేజర్ న్యూస్ :** జిల్లా యస్.పి యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మక్తల్ పట్టణంలో నెంబర్ ప్లేట్లు లేని వాహనల పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 23 వాహానాలను పట్టుకుని సీజ్ చేయడం జరిగింది అని మక్తల్ సిఐ చంద్రశేఖర్,ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి లు తెలిపారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... వాహనదారులు వాహానాలకు తప్పనిసరిగా నెంబర్ ప్లేట్ ఉండాలని, కొంతమంది నేరగాళ్లు నెంబర్ ప్లేట్ లేని వాహానాలతో దొంగతనాలకు పాల్పడుతున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో తప్పనిసరిగా వాహానాలకు నెంబర్ ప్లేట్లు ఉండాలని లేని ఎడల వాహానాలను సీట్ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే మద్యపానం సేవించి వాహానాలు నడపరాదని మద్యం సేవించి వాహానాలు నడపడం వల్ల చాలావరకు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని మద్యం సేవించి వాహానాలు నడిపితే కేసులు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని సిఐ హెచ్చరించారు. అలాగే కార్ అద్దలకు బ్లాక్ ఫిలిం ఉపయోగించరాదని ఎవరైనా కార్ అద్దాలకు బ్లాక్ ఫిలిం ఉపయోగిస్తే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కొన్ని సూచనలు చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదు. వాహానాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించవలెను. వాహనదారులు రోడ్డుపై వాహానాలను పార్కు చేయరాదు. టూ వీలర్స్ పై ఇద్దరకు మించి ప్రయాణించరాదు. ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను, కూలీలను ఎక్కించుకోరాదు. ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్యాసింజర్ ఎక్కించుకోవాలి. డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడరాదు. రాష్ డ్రైవింగ్ చేయరాదు. పరిమిత వేగంలో వాహానాలు నడపాలి. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని సిఐ కోరారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## కొత్త ఆసరా పింఛన్లు జనవరి 26 నుంచి ఇవ్వాలి..




**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** కొత్త ఆసరా పింఛన్లు, మహిళకు రూ. 2500 జనవరి 26 నుంచి ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు, భారత జాతీయ మహిళా సమాఖ్య ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు కళావతమ్మ డిమాండ్ చేశారు. ఆదివారం వనపర్తి సిపిఐ జిల్లా ఆఫీసులో విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం జనవరి 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు అమలు చేస్తామని ప్రకటించింది అన్నారు. వితంతువులు వికలాంగులు వృద్ధులు ఆసరా పింఛన్ కోసం చేసుకున్న దరఖాస్తులు మూడేళ్లుగా పెండింగులు ఉన్నాయన్నారు. వారికి వెంటనే కొత్త పింఛన్లు మంజూరు చేసి జనవరి 26 నుంచి పంపిణీ చేయాలన్నారు. పింఛన్ వస్తున్న భర్త చనిపోతే భార్యకు, భార్య చనిపోతే భర్తకు నెలరోజుల లోగా ఆసరా పింఛను ఇచ్చేవారని, ఇప్పుడు నెలలు గడిచినా ఇవ్వటం లేదన్నారు. నెలలుగా పింఛన్ మంజూరు కాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. జనవరి 26 నుంచి వికలాంగులకు రూ. 6000, ఇతరులకు రూ. 4000 పింఛన్ ఇవ్వాలన్నారు. మహిళకు రూ. 2500 ఇస్తామన్న హామీని ఈనెల నుంచే అమలు చేయాలన్నారు. నియోజకవర్గానికి ప్రభుత్వం మొదటి విడతలో 3500 ఇండ్లు కేటాయించిందని, ఇవి ఏ మూలకు సరిపోవని 5000 లకు పెంచాలన్నారు. కొత్త రేషన్ కార్డులు కూడా జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు, ప్రతి గ్రామానికి 30, 40 కుటుంబాల అర్హుల జాబితా పంపారని, అర్హత ఉన్న చాలా కుటుంబాల పేర్లు ఆ జాబితాలలో లేవన్నారు. పునః పరిశీలన చేయాలన్నారు. ఆరోగ్యారెంటుల్లో భాగమైన వీటిని వెంటనే అమలు చేయాలని కోరారు. సిపిఐ వనపర్తి పట్టణ కార్యదర్శి రమేష్, నాయకులు లక్ష్మీనారాయణ ,రాంబాబు, చిన్న కుర్మయ్య, జి కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కాలేజ్ హాస్టల్ స్థలాన్ని క్రీడా శాఖకు ఇవ్వద్దు



**పాలమూరు మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల పక్కల ఉన్న ఎస్సీ కాలేజీ హాస్టల్ భవన స్థలాన్ని డి వై ఎస్ ఓ జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ కు ) ఇవ్వరాదని దళిత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ప్రతినిధులు డిమాండ్ చేశారు. దళిత సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మాణిక్యం రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. కురుమయ్య, ఎమ్మార్పీఎస్ ఆర్ఆర్, టిఎంఆర్పిఎస్,దళిత క్రిస్టియన్ దండోరా నాయకులు సింగిరెడ్డి పరమేశ్వర్, బోయపల్లి నరసింహులు, సామేలు మాట్లాడుతూ ఎస్సీ కాలేజ్ హాస్టల్ బిల్డింగు, స్థలాన్ని ఇతర శాఖకు ఇవ్వడం వల్ల దళిత మహిళలు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దళిత మహిళలను చదువుకు దూరం చేసే కుట్రలను సహించేది లేదన్నారు. 1972 లోనే ఆ స్థలంలో ఎస్సీ హాస్టల్ ఉన్నదని, పుట్టపాగ మహేంద్ర నాథ్ మంత్రిగా ఉన్నప్పుడు, మొదటి ఎస్సీ మహిళ గురుకులం ఇక్కడే ప్రారంభించారని గుర్తు చేశారు . 2012లో ధర్మాపూర్ దగ్గర , ఎస్సీ మహిళా గురుకులం ఏర్పాటు అయిన తర్వాత, ఇక్కడ ఎస్సీ కాలేజ్ హాస్టల్ కొనసాగిందన్నారు. 600 మందిపైగా విద్యార్థులు చదువుకున్నారని, బస్టాండు, రైల్వే స్టేషన్, కాలేజీలు, స్కూల్స్, దగ్గరగా ఉండడం వల్ల దళిత విద్యార్థులతోపాటు ప్రత్యేకంగా మహిళలకు ఎంతో ఉపయోగ పడిందన్నారు. ఆ తర్వాత రక్షణ, వసతి, ఇతర సమస్యలను సాకు చూపి హాస్టల్ విద్యార్థులను ఖాళీ చేయించి తరలించారన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం కుట్రతో డ్రైనేజీ, బాతు రూమ్ లు రిపైర్స్ చేస్తామని, విద్యార్థులను మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్ స్థలం లోని 10 గుంటల భూమిని అప్పుడున్న మంత్రి అండతో స్పోర్ట్స్ వాళ్లకు అప్పగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా వందలాదిమంది దళిత విద్యార్థినిలు, మహిళలు, చదువుకు దూరం అయ్యారని వివరించారు. విషయాన్ని దృష్టిలో పెట్టుకొని, సోషల్ వెల్ఫేర్ అధికారులు ఎస్సీ కళాశాల హాస్టల్ స్థలాన్ని కూల్చివేసి, ఐదు అంతస్తుల నూతన భవనం నిర్మించాలని 2022 జూలైలో రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ కమిషనర్ కు ప్రతిపాదన పంపినప్పటికీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. 2022 ప్రతిపాదనల ప్రకారం, అదే స్థలములో, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎస్సీ మహిళా కొత్త హాస్టల్ భవనాన్ని నిర్మించాలని, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ శాఖ తీసుకున్న 10 గుంటల భూమి తిరిగి హాస్టల్ కి ఇవ్వాలని, దళిత మహిళలను చదువుకు దూరం చేసే డిఐఎస్ఓ ప్రతిపాదన విరమించుకోవాలని డిమాండ్ చేశారు.దళిత మహిళలు చదువులో ప్రోత్సహించేందుకు రాజకీయ నాయకులు, జిల్లా అధికారులు కృషి చేయాలని కోరారు. దళితులకు నష్టం చేసే ప్రతిపాదనలను అంగీకరించవద్దని, లేదంటే,దళిత సంఘాలు, విద్యార్థి సంఘాలతో దశల వారీగా ఉద్యమాలు చేయాల్సి వస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. సమావేశంలో జాతీయ మాలల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు కంచిమి లక్ష్మణ్, తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు మంత్రి నరసింహ, టిఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు బాలరాజు, ప్రజా సంఘాల ఐక్యవేదిక, జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ , బహుజన మహనీయుల శోభ యాత్ర జిల్లా అధ్యక్షులు పాతూరు రమేష్,మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డమీది గోపాల్, పి యు జెఏసి నాయకులు బత్తిని రాము, ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సివిల్ సర్వీసెస్ క్రీడలకు దరఖాస్తు చేసుకోండి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్ర స్థాయి సివిల్ సర్వీసెస్ క్రీడలలో పాల్గోనేందుకు సివిల్ సర్వీసెస్ ఉద్యోగుల నుండి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా యువజన క్రీడల అధికారి వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ కోసం రాష్ట్ర స్థాయి పోటీలు ఈ నెల 23-24తేదీలలో ఎల్.బి స్టేడియం, హైదారాబాద్, జిమ్ ఖాన గ్రౌండ్, సికింద్రాబాద్, సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం, హైదారాబాద్ లో నిర్వహించబడుతాయని తెలిపారు. రాష్ట్ర స్థాయి సివిల్ సర్వీసెస్ క్రీడల్లో పాల్గోనేందుకు నారాయణ పేట్ జిల్లా నుండి అసక్తి గల ప్రభుత్వ ఉద్యోగస్తులు ఈ. ఎల్ 21వరకు జిల్లా యువజన క్రీడల శాఖ, జిల్లా స్టేడయం గ్రౌండ్ నారాయణపేట జిల్లా లో తమ ఉద్యోగ గుర్తింపు కార్డుతో పాటు ఆధార్ కార్డు తీసుకోని తమ పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు.

## గో ఆధారిత వ్యవసాయం పై ఈనెల 21న అవగాహన సదస్సు

**మక్తల్ మేజర్ న్యూస్ :** గో ఆధారిత వ్యవసాయం పై ఈనెల 21న మంగళవారం అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు రఘు ప్రసన్న భట్., రవీందర్ రెడ్డి కావలి వెంకటేష్ లు తెలిపారు. ఈ సదస్సు దాసర్ దొడ్డి రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న రవీందర్ రెడ్డి, వ్యవసాయ క్షేత్రం లో నిర్వహిస్తామని. ఈ సదస్సుకు క్షేత్ర గో సేవా ప్రచారక్ ఆకుతోట రామారావు,డి ఏ ఓ సుధాకర్ డాక్టర్ సురభి శ్రీనివాస్ పాల్గొంటారని తెలిపారు ఈ సదస్సుకు రైతులు అధిక మొత్తంలో హాజరై ప్రకృతి వ్యవసాయంలో ఉన్న ప్రయోజనాలు తెలుసుకొవడానికి చక్కటి వేదిక అని నిర్వహకులు రఘు ప్రసన్న బట్, రవీందర్ రెడ్డి, కావలి వెంకటేష్ తెలిపారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : - ఎస్ఐ రేవతి



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన పెండింగ్ చలాన్ లను చెల్లించాలని ఎస్సై రేవతి అన్నారు. ఆదివారం నారాయణపేట పట్టణంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. చలాన్ లను పరిశీలించి పెండింగ్ వున్న చలాన్ లను వాహనదారుల నుండి వసూలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనాలకు సంబంధించిన అన్ని రకాల పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. సిబ్బంది పాల్గొన్నారు.

## మైనర్ డ్రైవింగ్ చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు - ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి



**మక్తల్ మేజర్ న్యూస్ :** జిల్లా యస్.పి యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత మసోత్సవాలు సందర్భంగా ఆదివారం పట్టణ కేంద్రంలో ఎస్ ఐ భాగ్యలక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. వాహనదారులు హెల్మెట్ వినియోగించుకున్న, మైనర్ డ్రైవింగ్ చేసిన, నెంబర్ ప్లేట్ లేకున్నా, వాహనాలకు సరైన పత్రాలు లేని 18 వాహనాలు సీజ్ చేయటం జరిగింది అని యస్.ఐ తెలిపారు. వాహనదారులు రోడ్డు ప్రమాదాలు నివారించడానికి క్రింది సూచనలు తప్పకుండా పాటించాలని.ప్రతీ వాహనదారులు విధిగా డ్రైవింగ్ లైసెన్స్, ఆర్ సి ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని.నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడుపరాదు అని. మైనర్ లకు వాహనాలు ఇవ్వరాదు ఇచ్చినచో రైడర్, ఓనర్ మీద కేసులు నమోదుచేస్తామని రాంగ్ రూట్ లో డ్రైవింగ్, స్పీడ్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్ చేసినచో కేసులు నమోదుచేస్తామని.వాహనాలపై ఉన్న పాత పెండింగ్ చలాన్స్ లు విధిగా క్లియర్ చేసుకోగలరు లేనిచో వాహనాలు సీజ్ చేయబడుతాయని తెలిపారు.ఆటోలలో పరిమితికి మించి ప్యాసింజర్స్ ని ఎక్కించినచో కేసులు నమోదుచేసి ఆటో సీజ్ చేయడం జరుగుతుందని.మద్యపానం సేవించి వాహనాలను నడపరాదని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని యస్.ఐ వై.భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు.

## రాజీవ్ భీమ ఎత్తిపోతల పథకం కార్యాలయ అధికారి రవీందర్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలి

- ఈ అధికారి చర్యతో మిగతా అధికారులకు గుణపాఠం కావాలి....
- రఘువీర్ యాదవ్ బిజెపి జిల్లా అధికార ప్రతినిధి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** నర్వ మండలం రైతుల నుండి 28 లక్షల చెక్కు భూములు కోల్పోయినందుకు కనీస రేటును ఫిక్స్ చేసి ఇచ్చిన నష్టపరిహారం డబ్బు విషయంలో 8 లక్షల రూపాయలను లంచం కింద డిమాండ్ చేసి వారిని సతాయిస్తున్న రాజీవ్ బీమా ఎత్తిపోతల పథకం కార్యాలయ అధికారి రవీందర్ రెడ్డి ని వెంటనే సస్పెన్షన్ చేసి విచారణ జరిపించి శాశ్వత ఉద్యోగ అవకాశాన్ని కోల్పోయేలా చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ డిమాండ్ చేస్తుందని రఘువీర్ యాదవ్ బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారికి వేసే ఆ శిక్ష జిల్లాలోని భూసేకరణ అధికారి కార్యాలయంలో మాత్రమే కాకుండా ఇతర మండల స్థాయి తాసిల్దార్ కం జైంట్ రిజిస్టర్ మరియు మున్సిపాలిటీల్లో రిజిస్టర్ కార్యాలయాలు మరియు మున్సిపాలిటీ కార్యాలయాలు ఇతర పరిపాలన సంబంధిత కార్యాలయాల్లో మాత్రమే కాకుండా విద్యుత్ సంబంధిత అధికారుల్లో వినియోగదారులను లంచాల కోసం వేధింపులు చేస్తున్న అధికారులకు గుండెల్లో రైళ్లు పరిగెత్తే విధంగా ఉండాలని ప్రభుత్వాన్ని వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. అలా చేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది అవినీతి షరా మామూలే అన్న చందాన అనుకోవలసి ఉంటుందని వాటికి వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీ రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేయించవలసి ఉంటుందని హెచ్చరిస్తున్నాం. ఈ మధ్య రాష్ట్రంలో చాలా ప్రభుత్వ కార్యాలయాల్లో దొరికితే దొంగ దొరకనంతవరకు దొరలే అన్న చందాన ఈ ఏసీబీ దాడుల్లో దొరికిన వారు అత్తవారింటికి పోయి వచ్చి నా విధంగా జైలుకు పోయి 40 రోజుల తర్వాత యధావిధిగా బయటికి రావడం చట్టాల్లో ఉన్న లొసుగులను ఉపయోగించుకొని కేసుల నుండి బయటపడటం వల్ల రోజురోజుకు ఈ అవినీతి అధికారుల బెడద పెరిగిపోతూనే ఉంది. నాన్యవాస్తేగా కేసులు చేసినామ చేతులు దులుపు అన్న చందాన అవినీతి నిరోధక శాఖ దాడులు జరుగుతున్నాయని వీటి విషయంలో సంబంధిత ఉన్నత స్థాయి అధికారులు చట్టాల్లో లొసుగులను పూర్తిగా అవగాహన చేసుకుని దాన్ని పరిపూర్ణంగా చేస్తే తప్ప లంచాల దొంగలకు శాశ్వత శిక్షలు పడే అవకాశం ఉండదని దానికోసం సంబంధ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.

## సిపిఎం రాష్ట్రం 4వ బహిరంగ సభను జయప్రదం చేయండి




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా 25వ తేదీన సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జీ వెంకట్రామిరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు . ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మహాసభల గోడ పత్రికలను, కరపత్రాలను విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం రాష్ట్ర భవిష్యత్తు కోసం సకల జనుల సంక్షేమ కోసం జరిగే సిపిఎం రాష్ట్ర నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపు ఇచ్చారు. పేద ప్రజలకు నాణ్యమైన విద్య వైద్యం అందాలని, రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించాలని భూమి లేని పేదలందరికీ భూమి పంపిణీ చేయాలని , వారి సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేస్తున్న సిపిఎం పార్టీకి అండగా నిలబడాలని కోరారు . ఈ మహాసభలకు సిపిఎం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్, బీవీ రాఘవులు గారు సహా రాష్ట్ర నాయకత్వం హాజరవుతారని అన్నారు 25 నుండి 28 వరకు 4 రోజుల పాటు మహాసభలు జరుగుతాయని ఈ మహాసభలలో గత పోరాటాలను సమీక్షించి భవిష్యత్ పోరాటాలకు ప్రణాళికలు రూపొందిస్తామని తెలిపారు. నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం వెంటనే ప్రారంభించాలన్నారు జిల్లాలో కోటకొండ గార్ల పహాడ్, కానుకూర్తి గ్రామలను వెంటనే మండలాలుగా ప్రకటించాలి అని అన్నారు జిల్లాలోని ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని, మహాసభల నిర్వహణ కోసం ప్రజలు తమ హార్థిక ఆర్థిక సహకారం అందించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్ బాల్ రాం, అంజిలయ్య గౌడ్ . సీపీఎం జిల్లా నాయకులు కాశప్ప, నరహరి,పవన్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమానికి గురైన 60 ఫీట్లా నక్ష రోడ్..!!

- ఆక్రమణలకు అడ్డేది! - నిబంధనలు మింగేస్తున్నారు
- జిల్లాలో పెరుగుతున్న ఆక్రమణలు
- కన్నెత్తి చూడని అధికారులు
- సరస్వతి నగర్ కాలనీ వాసుల ఆవేదన



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాలో ఎక్కడ చూసినా ఆక్రమణలు.. అవసరమను కుంటే ఎవడేమైపోతే మనకేంటంటూ ఆక్రమించేస్తున్నారంతే.. జిల్లా కేంద్రమైన భారం బావి నుండి శాసన్ పల్లి రోడ్ వరకు ప్రభుత్వం నక్ష కలిగిన 60 ఫీట్ల రోడ్ అక్రమనికి గురైందని 3వ వార్డు సరస్వతి నగర్ కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే విషయం నారాయణపేట మున్సిపల్ కమిషనర్ దృష్టికి మరియు టిపిఓ దృష్టికి కూడా తీసుకువెళ్లినట్లు తెలియజేశారు. 60 ఫీట్ల రోడ్డు ప్రభుత్వ నక్ష లో ఉంది కాబట్టి రోడ్డు ను గుర్తించి అక్రమించిన వారికి నోటీసులు విడుదల చేసి వెంటనే ప్రభుత్వ పరమైన చర్యలు జరపాలని లేని పక్షాన జిల్లా కేంద్రంలో రోడ్లు మొత్తం ఆక్రమించే అవకాశం ఉందని మున్సిపాలిటీ అధికారులు రోడ్డు అక్రమంలో నిర్మించిన పర్మిషన్ లేని ఇళ్ళను గుర్తించి వారికి వెంటనే నోటీసులు విడుదల చేయాలని లేనీపక్షంలో లీగల్ గా ముందుకు వెళ్లే అవకాశం ఉంటుంది. కాలనీవాసులు అధికారులకు హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా పట్టణాల నుంచి పల్లెల వరకూ ఇదే పరిస్థితి. అయినా అధికారులేం మాట్లాడరు.చూసీచూడనట్టు వదిలేస్తారు అధికారుల చర్యలు మాత్రం నేటికీ కానరావడం. జిల్లాలో రియల్టర్ల ఇష్టారాజ్యం కొనసాగుతుందని ఇలాగే కొనసాగితే భవిష్యత్ తరాలలో అక్రమ నిర్మాణ దారులకు అడ్డు అదుపు లేకుండా పోయిందని అన్నారు.

## ఫిబ్రవరిలో జరగబోయే తిక్క వీరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను జయప్రదం చేద్దాం రండి





**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఐజ మండల కేంద్రంలో జరగబోయే తిక్క వీరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించే వివిధ కార్యక్రమాలకు సలహాలు సూచనలు ఇచ్చేందుకు గ్రామ పెద్దలు , అన్ని పార్టీల నాయకులు దేవాలయం దగ్గరకు రావాల్సిందిగా ఆలయ కమిటీ వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిన్న స్వామివారి జాతర పత్రిక వ్రాయించడం జరిగింది అని ఫిబ్రవరి 15 శనివారం రోజు ఉదయం 8:30 నిమిషాలకు ఆలయ పూజారి లక్ష్మిరెడ్డి ఇంటి నుండి శ్రీశ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి విగ్రహం దేవాలయం వరకు ఊరేగింపు కార్యక్రమం జరుగును ,రాత్రి 8 గంటలకు మొండి చట్టం ఫిబ్రవరి 16 ఆదివారం రాత్రి 9 గంటలకు స్వామివారి ప్రబోత్సవం జరుగును ఫిబ్రవరి 17 సోమవారం రోజు రాత్రి 10:35 గంటలకు స్వామివారి మహారథోత్సవ కార్యక్రమం జరుగు విధంగా శ్రీ శ్రీ మద్ది చాణిక్య శర్మ దగ్గర పత్రిక రాయించడం జరిగింది అని ఈ కార్యక్రమం లో దేవస్థాన కమిటీ గ్రామ పెద్దలు , అన్ని పార్టీల నాయకులు, భక్తాదులు పాల్గొన్నారు అన్ని అన్నారు. అలాగే నేటి నుండి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడానికి ప్రతిరోజు ఉదయం 10 గంటలకు శ్రీశ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి దేవాలయం నందు అందరి సమక్షంలో సమావేశం ఉంటుంది కాబట్టి ఈ కార్యక్రమాలకు గ్రామ పెద్దలు, అన్ని పార్టీల నాయకులు, భక్తాదులు హాజరై వారి సలహాలు సూచనలు ఇచ్చి బ్రహ్మోత్సవాలను దిగ్విజయం చేయాలని అన్నారు.

## పీ యూ ఆచార్యునికి జాతీయ ఉత్తమ అధ్యాపక పురస్కారం



**మహబూబ్ నగర్ పీయూ మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీ తెలుగు శాఖ ఆచార్యుడు డా కృష్ణయ్య కు శ్రీ హార్యాణి సకల కళా వేదిక- శ్రీ గౌతమేశ్వర సాహితీ కళాసేవాసంస్థల నుండి జాతీయ ఉత్తమ అధ్యాపక పురస్కారం అవార్డు వరించింది. సాహిత్య రంగం లో విశేష కృషి చేసినందుకు డా.మన్నెమోని కృష్ణయ్య కు అవార్డు వచ్చింది. ఆదివారం కరీంనగర్ లోని ఫిలిం భవన్ సెమినార్ హాల్లో సంస్థ వ్యవస్థాపకులు డా కృష్ణయ్య కు స్వర్ణ కంకణ ధారణ చేసి, ప్రశంశ పత్రం అందజేసి సన్మానం చేశారు.జాతీయ పురస్కారం అందుకున్న డాక్టర్ కృష్ణయ్యను వీసీ శ్రీనివాస్ ,రిజిస్ట్రార్ చెన్నప్ప ,అధ్యాపకులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అచ్చంపేట పట్టణంలో నిర్వహించిన డెంటల్ క్యాంప్ కు మంచి స్పందన.




**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ అచ్చంపేట మరియు హరి హర డెంటల్ క్లినిక్ వారి ఆధ్వర్యం లో నిర్వహించిన డెంటల్ క్యాంప్ కు మంచి స్పందన లభించింది. డాక్టర్ ప్రవీణ నాయక్ పర్యావేక్షణలో 160 మంది రోగులకు చెడి పోయిన పండ్లను తొలగించడం, సిమెంట్ నింపడం, పండ్ల పై ఏర్పడిన చారలను తొలగించడం , పండ్లను క్లీన్ చేయడం మరియు ఇతర సమస్యలకు చికిత్స చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మోక్తాల వెంకటేష్ సెక్రెటరీ పోల శ్రీనివాస్, ట్రే సరర్ శివ శంకర్, లయన్ సీనియర్ మెంబర్ గోపిశెట్టి నరసింహా రావు, డాక్టర్ యు ఎల్ పాపా లకు పెళ్లి చేసుకుని పోరాటానికి సిద్ధంగా ఉన్నానని చారి , పోలిశెట్టి నరేష్ , మండికారి బాలాజీ , వెంకట్ రమణ తదితరులు పాల్గొన్నారు.

### శభాష్ 108 సిబ్బంది, అంబులెన్స్ లో నార్మల్ డెలివరీ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** నవాబుపేట్ మండల కేంద్రానికి చెందిన భారతి ఆదివారం నవాబుపేట్ ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చింది,ప్రభుత్వ ఆసుపత్రి స్టాఫ్ నర్స్ భాగ్యలక్ష్మి ఆమె ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి,వెంటనే స్పందించి,మహబూబ్ నగర్ జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్ల వలసిందిగా108 అంబులెన్స్ ను సిద్ధం చేసి పంపించారు.మహబూబ్ నగర్ కి వెళుతూ ఉండగా,మార్గ మధ్యలో నొప్పులు ఎక్కువ కావడంతో 108 సిబ్బంది,ఈఎంటి యాదయ్య,పైలెట్ బషీర్ లు భారతికి పరిస్థితిని గ్రహించి చాకచక్యంగా అంబులెన్స్ లోని నార్మల్ డెలివరీ చేయగా,మగ బిడ్డ జన్మించాడు,ప్రస్తుతం మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోతల్లీ బిడ్డలు క్షేమంగా ఉన్నారు.నవాబుపేట్ ప్రభుత్వ ప్రాథమిక ఆస్పత్రి సిబ్బంది, భాగ్యలక్ష్మి, యాదయ్య, బషీర్ ల పనితీరును ప్రజలు అభినందించారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం - ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**35 ఏళ్ళనాటి ఆత్మీయ అనుబంధాలను పంచుకున్న ఉపాధ్యాయ,విద్యార్థులు**




**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1990-91 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలోని సంజయ్ ఫామ్ హౌస్ లో అపూర్వ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ప్రకాష్ రెడ్డి, నర్సింలు గౌడ్ , సాయిరెడ్డి లు మాట్లాడుతూ 35 ఏళ్ల క్రితం నాటి విద్యార్థులు పెరిగి పెద్దవారై ఉన్నత చదువులతో ఉద్యోగాల్లో వ్యాపారాల్లోనూ స్థిరపడటం పట్ల సంతోషించారు. కుటుంబ జీవితంలో సంతోషంగా ఉంటూ, తమ పిల్లలను ఉన్నత స్థానాలకు చేర్చాలని కోరారు. అంతకుముందు పూర్వ ఉపాధ్యాయులను శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించారు. అనంతరం పూర్వ విద్యార్థిని విద్యార్థులు గ్యాంగు హన్మంతు, చంద్ర ప్రకాష్ రెడ్డి కలిసి ఆటపాటలతో ఆనందంగా గడిపారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థినిలు విద్యార్థులు, పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఉమామహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు.





**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండలంలోని శ్రీశైల ఉత్తరముఖ ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు ఆదివారం శ్రీ ఉమామహేశ్వర క్షేత్రంలో వేద పండితులు అర్చకులు మంత్రోచ్చారణతో భక్తజన సందోహంతో స్వామివారికి ఉదయం పూర్ణాహుతి, అనంతరం స్వామివారికి చక్రస్నానం శేష వాహనంపై పల్లకి సేవ, త్రిశూల స్నానం దేవస్థానం చైర్మన్ బీరం మాధవ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలో నిర్వహించారు , స్వామివారి సేవలో పలక మండలి సభ్యులు పవన్, ఈవో శ్రీనివాస రావు అర్చకులు పాల్గొన్నారు, భక్తిశ్రద్ధలతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి దర్శనం చేసుకున్నరు.

## ఆర్.ఆర్.బి., ఎస్.ఎస్.సి., బ్యాంకింగ్ ఉచిత శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** బి.సి. స్టడీ సర్కిల్, మహబూబ్ నగర్ ఆధ్వర్యంలో ఆర్.ఆర్.బి., ఎస్.ఎస్.సి., బ్యాంకింగ్ పరీక్షకు ఉచిత శిక్షణ ఇస్తామని బి.సి. అభివృద్ధి అధికారి ఆర్. ఇందిర మరియు బి.సి. స్టడీ సర్కిల్, మహబూబ్ నగర్ డైరెక్టర్ ఎ. స్వప్న ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ మరియు నారాయణపేట జిల్లాలకు చెందిన అర్హులైన అభ్యర్థులు ఈ ఉచిత శిక్షణ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.ధరఖాస్తుఈ నెల 20 నుండి ఫిబ్రవరి 9 వరకు ఆన్లైన్ “ %www.tgbcstudycircle.cgg.gov.in% ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ధరఖాస్తు చేసుకునే అభ్యర్థుల యొక్క కుటుంబ వార్షిక ఆదాయము గ్రామీణ ప్రాంతాల్లో రూ.1,50,000 లోపు, పట్టణ ప్రాంతాల్లో రూ.2,00,000 లోపు ఉండాలి. అభ్యర్థుల ఎంపిక విధానం రూల్ ఆఫ్ రిజర్వేషన్ మరియు ఇంటర్మీడియట్ ,డిగ్రీ పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా ఉంటుంది. అర్హులైన అభ్యర్థులకు సర్టిఫికేట్ వెరిఫికేషన్ ఫిబ్రవరి 12 నుంచి 14 వరకు ఉంటుందని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు 75% తరగతులకు హాజరు అయిన వారికీ నెలకు రూ.1500 స్టైఫండ్ ఫండ్ కింద ఇవ్వబడును. ఇంతకుముందు బి.సి. స్టడీ సర్కిల్ లో కోచింగ్ తీసుకున్నవారు అనర్హులని తెలిపారు. మరిన్ని వివరములకు బి.సి. స్టడీ సర్కిల్, మహబూబ్ నగర్, మెట్టుగడ్డ, గవర్నమెంట్ బి.ఎడ్. కళాశాల ప్రాంగణం నందు ఆఫీసు వేళలలో సంప్రదించవచ్చు.

## దేవరకద్ర లో వొంద్ద పడకల ఆసుపత్రి. పలు అభివృద్ధి కార్యక్రమాల ఏర్పాటు.నిర్మాణం. కోసం శ్రీకారం

### - రేపు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదరా రాజనర్సింహ రాక



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఆదివారం నాడు ఎమ్మెల్యే కాంప్ ఆఫీస్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ఆర్గనైజర్ సెక్రెటరి. అరవింద్ కుమార్ రెడ్డి. నాయకులు. మాట్లాడుతూ. దేవరకద్రలో మంగళవారం రోజు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి మరియు స్థానిక ఎమ్మెల్యే జిఎంఆర్. మధుసూదన్ రెడ్డి. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి. శ్రీహరి.మరియు ముఖ్య నాయకులు.హాజరై 100 పడకల ఆసుపత్రి శంకుస్థాపన. అదేవిధంగా. శ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామి షాపింగ్ కాంప్లెక్స్. ఓపెనింగ్. సందర్భంగా ముఖ్య అతిథులుగా వస్తున్నారని వారు తెలియజేశారు. అదేవిధంగా దేవరకద్ర .ప్రజల చిరకాల కాంక్ష మున్సిపల్ ఏర్పాటు .జీవో కూడా వచ్చిందని. అదేవిధంగా కోయిల్ సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి టూరిజం అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయడం జరిగిందని.మూడున్నర కోట్ల రూపాయలు జీవో కూడా వచ్చిందని.వారు తెలియజేశారు. బడుగు బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ప్రజలకు అందుబాటులో ఉండి ప్రతి ఒక్కరం సేవ చేసుకునే విధంగా ఉంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో.మార్కెట్ చైర్మన్ కథలప్ప . గుడి చైర్మన్ బిస్ నరసింహారెడ్డి .పట్టణ అధ్యక్షులు ఫారుక్ .కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి .మాజీ జడ్పిటిసి లక్ష్మి కాంత్. రెడ్డి ఆది హనుమంత్ రెడ్డి. కొండ శ్రీనివాసులు. బాలస్వామి. నర్వీ శ్రీనివాస్ రెడ్డి.కాంగ్రెస్ మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రేపు భారీగా ఆశ వర్కర్ల పాదయాత్ర...!!

### - గడ్డమీది అప్పక్ పల్లి నుండి కలెక్టరేట్ ముట్టడి....





**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని కోరుతూ రేపు గడ్డమీది అప్పక్ పల్లి నుండి నారాయణపేట జిల్లా కలెక్టరేట్ వరకు జరుగు ఆశల పాదయాత్రను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు జీ వెంకట్రామిరెడ్డి , ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాలమణి తెలిపారు కోరారు. ఆదివారం రోజు నారాయణపేట జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో జరిగిన ఆశా కార్యకర్తల యూనియన్ ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. వైద్యరంగంలో క్షేత్రస్థాయిలో బడుగు బలహీన వర్గాలకు వైద్య సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలకు పారితోషకం పేరుతో ప్రభుత్వమే శ్రమదోపిడి చేస్తున్నదని విమర్శించారు కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఆశాలకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు . కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటిన చాలా కనీస వేతనం నిర్ణయించి అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నందువల్ల రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ దగ్గరికి పాదయాత్ర ద్వారా వచ్చి తమ డిమాండ్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నామని ఆమె తెలిపారు ఈ సమావేశంలో ఆశా యూనియన్ జిల్లా నేతలు రాధిక అరుణ, రాధిక పార్వతి,షాభేరా తదితరులుతో పాటు వివిధ పి హెచ్ సి ఆశలు పాల్గొన్నారు. 23

## కార్యకర్తలకు అండగా పనిచేస్తా - ఎమ్మెల్యే మెగా రెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** కార్యకర్తలే పార్టీకి పట్టు కొమ్మలని వారికి అండగా ఉంటానని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి కార్యకర్తలకు హామీ ఇచ్చారు ఆదివారం మండల కేంద్రంలోని పద్మావతి ఫంక్షన్ హాల్ లో ఇందిరమ్మ కమిటీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు గ్రామాల కార్యకర్తల కలిసి సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు జనవరి 26 గణతంత్ర దినోత్సవం నుండి రాష్ట్ర ప్రభుత్వం మరో నాలుగు పథకాలను అమలు చేస్తుందని రైతు భరోసా ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డు ఇల్లు లేని నిరుపేదలకు అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వబోతున్నామని ఎమ్మెల్యే తెలిపారు త్వరలోనే కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకంలో అమలుపరిచే తులం బంగారు మహిళలకు 2500 4000 గింజలు అమలు చేస్తామని వివరించారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొంకి వెంకటేష్ ఉమ్మడి గోపాల్పేట మండలం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సత్య శిలారెడ్డి రేవల్లి మండల అధ్యక్షుడు వాడల పర్వతాలు టౌన్ అధ్యక్షుడు శివన్న ఉపాధ్యక్షులు నాగేష్ యాదవ్ కేతపల్లి వెంకటయ్య చంద్రశేఖర్ టౌన్ యూత్ కాంగ్రెస్ బాలపిరు మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ రేవల్లి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండుగగా శ్రీశ్రీశ్రీ మేడాలమ్మ కేతమ్మ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం



కొంపల్లి మేజర్ న్యూస్ : 126 జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దుమ్ నగర్ పొలాల బస్తీలో గల శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఆదివారం శ్రీశ్రీశ్రీ మేడాలమ్మ కేతమ్మ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవ వేడుకల్లో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ కన్నుల పండుగగా జరిగిన మేడాలమ్మ కేతమ్మ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. స్వామివారి చల్లని కృాఎపా కటాక్షాలతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, వుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, నాయకులు జైహింద్, పావులు గౌడ్, నరసింహ, జయకృాఎష్ణ, ఆలయ కమిటీ అధ్యక్షులు సుజిత్, ఉపాధ్యక్షులు రాజు, ట్రెజరర్ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు తాజా కూరగాయలు, పండ్లు అందించాలి : శంభీపూర్ క్రిష్ణ

దుండిగల్ మేజర్ న్యూస్ : వినియోగదారులకు తాజా కూరగాయలు, పండ్లు అందేలా చర్యలు తీసుకోవాలని శంభీపూర్ క్రిష్ణ నిర్వాహకులకు సూచించారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ దుండిగల్ మున్సిపాలిటీ 26వ వార్డు మల్లంపేట్ కె.వి.ఆర్ వ్యాలీలో నూతనంగా ఏర్పాటు చేసిన రాయల్ ఇన్ ఫీల్డ్ (ఫ్రూట్, వెజిటేబుల్స్) షాప్ ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారి వ్యాపారం దినదినాభివృాఎద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యజమానులు, కాలనీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# కాలనీలో సమస్యలను పరిష్కరించాలి

## కార్పొరేటర్ ఉప్పలపాటికి శ్రీరంగాపురం కాలనీ వాసుల వినతి

మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరంగాపురం కాలనీ వాసులు పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృాఎద్ధి పనులపై మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. దీనిపై కార్పొరేటర్ శ్రీకాంత్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరంగావురం కాలనీ వాసులు పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృాఎద్ధి పనులపై తమను కలవడం జరిగిందని, కాలనీలో తలెత్తిన డ్రైనేజీ, మంజీరా మంచినీటి సమస్యలను అధికారుల దృాఎష్టికి తీసుకువెళ్లి, పీఏసీ ఛైర్మెన్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో కాలనీలో నెలకొన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని, మంజీర మంచినీటి వసతిని మెరుగుపరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో



శ్రీరంగావురం కాలనీ అధ్యక్షుడు కేశవ్, కాలనీ వాసులు షాబుద్దీన్, శ్రీధర్, సుబ్బారావు, కొండల్ రావు, రాంగోపాల్,సత్యనారాయణ, రెడ్డి నాయక్, అనంత రామ్ చారి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర గంజాయి సరఫరాదారుడిని పట్టుకున్న సౌత్ ఈస్ట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: సౌత్ ఈస్ట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు,చాదర్‌ఘాట్ పోలీసులతోకల్సి అంతర్రాష్ట్ర గంజాయి సరఫరాదారుడిని పట్టుకుని,అతనివద్దనుంచి సుమారు 15లక్షన్నర విలువైన 62 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సౌత్ ఈస్ట్ జోన్ డి.సి.పి. పాటిల్ కాంతిలాల్ సుభాష్ తెలిపారు. ఈకేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....మహరాష్ట్ర చంద్రపూర్‌లోని నర్సింగ్‌పూర్‌కు చెందిన రాజు అలియాస్ జాట్ రాజు (35)రామగుండంలో ఐస్‌క్రీమ్ అమ్ముతుంటాడు. ఇతను ఒరిస్సాకు చెందిన సుభాష్‌నుంచి గంజాయిని కొనుగోలుచేసి, తెలిసిన వారికి అధిక ధరకు అమ్ముతుంటా దన్నారు. ఈనెల 18వ తేది టాస్క్‌ఫోర్స్ పోలీసులకు అందిన సమాచారం మేరకు రామగుండంనుంచి రైలులో కాచిగూడ స్టేషన్‌కు గంజాయిని సుమారు 15లక్షలన్నర విలువైన డ్రై గంజాయిని తెలిసిన వారికి నల్గండ చౌరస్తాగల పోస్టాఫీస్ ప్రాంతంలో అమ్ముతున్నట్లు తెలియడంతో, టాస్క్‌ఫోర్స్,చాదర్‌ఘాట్ పోలీసులతోకల్సి చాకచక్యంగా వ్యవహారించి, నిందితుడిని పట్టుకుని, అతనివద్దనుంచి గంజాయిని స్వాధీనం చేసుకుని,విచారణ నిమిత్తం చాదర్‌ఘాట్ పోలీసులకు అప్పగించినట్లు డి.సి.పి. తెలిపారు. ఇతనిమీద వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు అయి ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కేసును టాస్క్‌ఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈస్ట్ జోన్ అదనపు డి.సి.పి.టి. స్వామి, మలకపేట్ ఏ.సి.పి. జి.శ్యామ్‌సుందర్,టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదాబాబు, చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్ ఎం. రాజు.డి.ఐ. జి.సైదులు, ఎస్.ఐ.లు పి. సాయిరాం,కెస్.కె. కవిఉద్దీన్,పి.సి.లు ఎం. మధు,సయ్యద్ మహ్మద్ అజీజ్,సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కు బాలు ఆర్టిస్ట్ చిత్ర నివాళి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా, ఎన్టీఆర్ ఘాట్ వద్ద నిర్వహించిన నివాళి కార్యక్రమంలో, ప్రముఖ చిత్రకారుడు బాలు ఆర్టిస్ట్ రూపొందించిన ఎన్టీఆర్ చిత్రాల ప్రదర్శన ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకుంది. బాలు ఆర్టిస్ట్, తన చిత్రాల ద్వారా ఎన్టీఆర్ అద్భుతమైన నటనా ప్రస్థానాన్ని చిత్రించారు. మహాభారతం, రామాయణం వంటి మహాకావ్యాలలో ఎన్టీఆర్ గారు పోషించిన పాత్రలను తన కళాకృాఎతులలో అద్భుతంగా పొందుపరచారు. ప్రతి చిత్రం, ఎన్టీఆర్ చారిత్రక పాత్రలను జీవితంలాగే ప్రతిబింబిస్తూ, ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. ఈ ప్రదర్శన, ఎన్టీఆర్ గారి అభిమానులకు, కళాప్రియులకు ఎంతో ఆనందాన్ని కలిగించింది. ఎన్టీఆర్ గారి జీవితం మరియు కళాకృాఎతులను ఈ విధంగా స్మరించుకోవడం చాలా అర్థవంతమైనదని నిర్వాహకులు పేర్కొన్నారు.

## యూసఫ్ గూడ ఆంధ్రజ్యోతి రిపోర్టర్ రమేష్ మృతి



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: నిత్యం చిరునవ్వులు చిందిస్తూ, అందరితో కలిసి మెలిసి ఉంటూ అందరిలో కలిసిపోయే వ్యక్తి యూసఫ్ గూడ ధ్రజ్యోతి రిపోర్టర్ ఎర్రం రమేష్. ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రమేష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృాఎతి చెందారు. సోమవారం ఉదయం పోస్ట్ మార్టం అనంతరం బౌతిక కాయాన్ని వెంగళ రావు నగర్ లోని అతను నివాసం ఉంటున్న ఇంటికి తీసుకువెళ్ళి అక్కడి నుంచి అతని స్వస్థలం ఏపీ, గుంటూరులోని నరసరావుపేట దగ్గర జొన్నలగడ్డకు తీసుకువెళతారు. రమేష్ ని ఆసుపత్రి లో చేర్చిన నాటి నుంచి వివిధరకాల ప్రాంతాల రిపోర్టర్స్ రమేష్ బాగోగులకోసం సందర్శిస్తూ కుటుంబసభ్యులకు బరోస కల్పించారు. ఆరోగ్యంగా రమేష్ తిరిగి వస్తారని అందరు భావించినప్పటికీ రమేష్ మృాఎతి చెందడం అందర్నీ బాధించింది. రమేష్ ప్రస్తుతం యూసుఫ్ గూడ ఏరియా ఆంధ్రజ్యోతి రిపోర్టర్ గా, మధురా నగర్ పోలీస్ స్టేషన్ క్రైమ్ రిపోర్టర్ గా పనిచేస్తున్నాడు. గతంలో దాదాపు 12 ఏళ్ళ పాటు ఈనాడులో బేగంపేట ఏరియా రిపోర్టర్ గా పనిచేశారు. ఆయన గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ సభ్యుడు కూడా. రమేష్ మృాఎతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, ఆయన మృాఎతికి స్థానిక రాజకీయనాయకులు, జప్మా సభ్యులు, సంతాపం తెలియచేసారు.

## విద్యార్థులకు గంజాయి విక్రయిస్తున్న ముఠా

### ఇద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : మత్తు పదార్థాలను నియంత్రించేందుకు పోలీసులు, ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఏదో రకంగా డ్రగ్స్ సరఫరా మాత్రం కొనసాగుతూనే ఉంది... ఎక్కడో ఓ చోటు నిత్యం డ్రగ్స్, గంజాయి పట్టుపడుతు న్నాయి. తాజాగా మాదాపూర్లో గంజాయి, హాష్ ఆయిల్ కలకలం రేపింది. 830 గ్రాముల గంజాయి, 14 గ్రాముల హాష్ ఆయిల్ ఆదివారం ఉదయం టాస్కోర్స్ పోలీసులు సీజ్ చేశారు. సాఫ్ట్వేర్ ఇంజనీర్లే టార్గెట్గా గంజాయి విక్రయాలు జరుగుతున్నట్లు పోలీసులు గుర్తించారు. మాదాపూర్, శేరిలింగంపల్లి, గచ్చిబౌలి, కొండాపూర్, నానక్రామ్గూడలో విద్యార్థులకు గంజాయి అలవాటు చేసిన గ్యాంగ్.. మాదాపూర్ సిద్ధిఖీనగర్లో గంజాయి విక్రయిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఇద్దరిని అదువులోకి తీసుకున్న పోలీసులు.. ఎన్డీపీఎస్ యాక్ట్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నల్లమట్టితో సొమ్ము చేసుకుంటున్న ఇటుకబట్టి వ్యాపారులు

▶▶ అనుమతులు లేకున్న యదేచ్ఛగా రాత్రివేళలలో నల్లమట్టి తరలింపు ▶▶ వాల్టా చట్టానికి తూట్లు,
చూసిచూడనట్లుగా రెవెన్యూ, మైనింగ్ అధికారులు ▶▶ ప్రభుత్వ ఆదాయానికి గండి




కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 19): చెరువులలో ఉన్న సారవంత మైన నల్ల మట్టి వ్యాపారంతో లక్షలు సంపాదిస్తున్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా యదేచ్ఛగా రాత్రి వేళలలో కుంటలు, చెరువుల నుండి నల్లమట్టిని తరలించి ఇటుక బట్టి వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. కందుకూరు మండలం నేదునూరు రెవెన్యూ పరిధిలో దొర్లకుంట నుండి ఇటుకబట్టి వ్యాపారి ఇటుకల తయారి కోసం గుట్టు చప్పుడు కాకుండా రాత్రివేళలలో టిప్పర్లతో తరలించి డంపు చేస్తున్నాడు.

★చూసిచూడనట్లుగా రెవెన్యూ, మైనింగ్ అధికారులు:

రాత్రి వేళలలో మట్టి తరలిస్తూ... వ్యాపారాన్ని మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. రెవెన్యూ, మైనింగ్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని రైతులు, ఆయా గ్రామాల ప్రజలు అనుకుంటున్నారు. అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో అక్రమ మట్టి ఆగడాలు పెరిగిపోయాని అంటున్నారు.పంట పొలాలలకు ఉపయోగపడే సారవంతమైన మట్టిని ఇలా తరలించడం సంబంధిత గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



★ ప్రభుత్వం ఆదాయానికి గండి:

:- ప్రకృతి సంపదను కొల్లగొడుతూ లక్షల్లో విలువైనా మట్టిని సొమ్ము చేసుకుంటూ.. వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకుని చెరువు మట్టి అక్రమ రవాణపై చర్యలు తీసకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## యువత క్రీడల్లో ప్రతిభ కనభర్చి గుర్తుంపు తేవాలి

సీఐ కృష్ణంరాజు, గ్రామ పెద్దలు గొరెంకల రమేష్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 19): యువత క్రీడల్లో ప్రతిభ కనభర్చి గుర్తింపు తీసుకరావాలని గ్రీన్ ఫార్మాసిటీ సిఐ కృష్ణంరాజు, గ్రామ పెద్దలు గోరెంకల రమేష్‌లు అన్నారు. కందుకూరు మండలం సాయిరెడ్డిగూడ గ్రామంలో ఆదివారం ఎస్‌పీజీ ప్రీమియర్ క్రికెట్ లీగ్ సీజన్ 5 ప్రారంభోత్సవం కార్యక్రమంలో సీఐ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... క్రీడలతో శారీరక ధారుఢ్యంతో పాటు, మానసిక దృఢత్వం కలుగుతాయని అన్నారు. గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదగాలని సూచించారు. సోదర భావంతో కలిసిమెలసి ఆటలు ఆడాలని పేర్కొన్నారు. క్రీడలలో గెలుపోటములను సమానంగా తీసుకోవాలన్నారు. యువతకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని ఈసందర్భంగా రమేష్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి పంతు నాయక్, మాజీ సర్పంచ్ బుక్క మహేష్, మాజీ వార్డు సభ్యులు గోరెంకల రామకృష్ణ, పెద్దలు, యువకులు చిందం శ్రీనివాస్, కొంగళ్ల శ్రీను, శకర, గదగూటి శేఖర్, నర్సింహ, ఎంఆర్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కంద పెద్ద నర్సింహ, యువకులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా : బీజేపీ మండల అధ్యక్షుడు యాధిష్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 19): ప్రతి బీజేపీ కార్యకర్తకు అండగా ఉంటామని మండల అధ్యక్షుడు టి యాధిష్ అన్నారు.శనివారం మండలంలోని మన్సాన్ పల్లి చౌరస్తాలో యాధిష్‌కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా యాధిష్ మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించుకొని గడికోటపై బీజే పీ జెండా ఎగురవేస్తామని తెలిపారు. బీజేపీలో కష్టపడి పనిచేసే ప్రతీ కార్యకర్తకు తగిన గుర్తింపు ఇచ్చి తగిన ప్రాధాన్యత కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతం కోసం పని చేయాలని సూచించారు. అంతకు ముందు వివిధ గ్రామాల బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, మాజీ వార్డు సభ్యులు నూతనంగా నియమితులైన యాధిష్‌ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు పాపయ్యగౌడ్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్‌రెడ్డి, చేవెళ్ల పార్లమెంటరీ కో కన్వీనర్ అనంతయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి మహేశ్వరం బీజేపీ అధ్యక్షుడిని సన్మానిస్తున్న నాయకులు అయిల్ల యాదయ్య గౌడ్, గిరిజన మోర్చా అధికార ప్రతినిధి దేశ్యా నాయక్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాసాని వెంకటేశ్, బి జేవైయం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాసాని శ్రీనివా గౌడ్, మాజీ ఎంపీటీసీలు కుండె వెంకటేశ్, పోతర్ల సుదర్శన్ యాదవ్, మాజీ సర్పంచ్లు బస్వ శ్రీశైలం గౌడ్, బుగ్గని శంకర్, కాసుల సురేశ్, మాజీ మండల అధ్యక్షుడు మాధవచారి, మండల ప్రధాన కార్యదర్శి నందీశ్వర్ ,ముత్యం, శ్రావణ్, యాదయ్య, అంజయ్య కృష్ణ, ఉపేందర్, ,యాదగిరి, శ్రీనివా తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యంగా ముందుకు సాగుదాం

▶▶ నోముల కౌండిన్య సంఘం నాయకులు

▶▶ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 19) : గౌడస్తుల సమస్యల పరిష్కారం కొరకు ఐక్యంగా ముందుకు సాగుదామని నోముల కౌండిన్య సంఘం నాయకులు అన్నారు. ఆదివారం నోముల గ్రామంలో కౌండిన్య సంఘం నాయకులు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కౌండిన్య సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీలు, సంఘాలు వేరు వేరుగా ఉన్న గౌడ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించుకునేందుకు కలిసి పనిచేద్దామని తీర్మానించారు. ప్రభుత్వం ఇచ్చే అవకాశాలను అందిపుచ్చుకుంటూ ఆర్థికంగా బలపడి రాజకీయ అవకాశాలను చేజిక్కించుకుందామన్నారు. ఈ సమావేశంలో కౌండిన్య సంఘం సభ్యులు దూసరి సదానందం గౌడ్, చెరుకు బుగ్గయ్య గౌడ్, దండు బాలయ్య గౌడ్, దేవేందర్ గౌడ్, దుబ్బాకుల వెంకటస్వామి గౌడ్, పాశం వెంకటేష్ గౌడ్, బాల్‌రాజ్ గౌడ్, చంద్రశేఖర్ గౌడ్, దూసరి బాల్‌రాం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ఈరమళ్ల భాస్కర్ గౌడ్, దండు రమేష్ గౌడ్, దూసరి శ్రీనివాస్ గౌడ్, దండు శ్రీకాంత్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, దూసరి భానుప్రకాశ్ గౌడ్, సతీష్ గౌడ్, దండు చందు గౌడ్ పాల్గొన్నారు.

# నా ఊపిరి ఉన్నంత వరకు సబితమ్మతోనే

–బీఆర్ఎస్‌పార్టీని వీడే ప్రసక్తే లేదు –పుకార్లను షికార్లను నమ్మొద్దు

–రైతులందరికి రుణమాఫీ చేయాలి –డీసీఎంఎస్ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 19) ః నా ఊపిరి ఉన్నంత వరకు సబితమ్మతోనే ఉంటానని, బీఆర్ఎస్ పార్టీని వీడేది లేదని డీసీఎంఎస్ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.... బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వస్తున్న ప్రచారం అవాస్తవమని, నా ఊపిరి ఉన్నంత వరకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితమ్మతోనే ఉంటానని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ తనకు ఎంతో గౌరవం ఇచ్చి జిల్లా స్థాయి పదవీ ఇచ్చిందని, అలాంటి పార్టీని వీడే ప్రసక్తేలేదన్నారు. కావాలనే తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తనకు రాజకీయ భవిష్యత్తు కల్పించిన సబితమ్మ నాయకత్వంలోనే పనిచేస్తానని అన్నారు. షాబాద్‌లో జరిగిన రైతు దీక్షలో తనకు అవమానం జరిగిందని, స్టేజీపైకి పిలువలేదని తప్పుడు ప్రచారం చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తనను ఎంతో ఆప్యాయంగా పలకరించారని తెలిపారు. నాపై వస్తున్న పుకార్లను, షికార్లను నమ్మొద్దని, సబితమ్మ ఎక్కడ ఉంటే అక్కడ ఉంటానని తెలిపారు. కాంగ్రెస్‌ప్రభుత్వం రైతులకు రైతుభరోసా కింద రూ. 15వేలు ఇస్తానని, రూ. 12వేలకు కుదించడం ఏమిటని ప్రశ్నించారు. రైతు రుణమాఫీ కొంతమంది రైతులకే వచ్చిందని, రైతులందరికి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతుపక్షాన పోరాడేందుకు సిద్ధంగా ఉన్ననని, త్వరలో 2వేల మంది రైతులతో సభ నిర్వహిస్తానని తెలిపారు. ఈసమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ నర్సింలు, మాజీ ఎంపీటీసీ రవీందర్, నాయకులు మాధవ్‌రెడ్డి, రాంప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ఈనెల 21,22 తేదీలలో కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులు పరిశీలన



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జనవరి 19): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కొత్త రేషన్ కార్డులు, ఇంది రమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీల నలో భాగంగా ఈ నెల 21,22వ తేదీలలో మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన జరుగుతుందని తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమీషనర్ కె.అమరేందర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హులైన వారి దరఖాస్తుల కోసం వార్డులో నివసించే వారికి వార్డు సభలను నిర్వహిస్తున్నామని తెలిపారు. 21వ తేదీ మంగళవారం రోజున రాగన్నగూడ, మునగనూర్, కోహెడ, తొర్రూర్,బ్రాహ్మణపల్లి,22వ తేదీ బుధవారం రోజున తుర్కయంజాల్, కమ్మగూడ, ఇంజాపూర్,ఉమర్ ఖాన్ గూడ వార్డు కార్యాలయంలో లబ్దిదారుల దరఖాస్తులను పరిశీలిస్తామని తెలిపారు.అదే విధంగా దరఖాస్తూ చేసుకోని వారు ఎవరైనా ఉంటే వారి కుటుంబ సభ్యుల పూర్తి ఆధారలతో దరఖాస్తూ చేసుకోవాలని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర వైస్ చైర్మెన్‌గా యాదిరెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 19) ఃకాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర వైస్ చైర్మెన్‌గా మల్కాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాధి బక్కారెడ్డి యాదిరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ చైర్మెన్ పొన్నం అశోక్‌గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈసందర్భంగా బక్కారెడ్డి యాదిరెడ్డి మాట్లాడుతూ.... తనకు రాష్ట్ర కార్యవర్గంలో చోటు కల్పించడం సంతోషకరమని తెలిపారు. న్యాయవాధుల సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేశ్వర్‌కుమార్‌గౌడ్, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మాజీ ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి, ప్రభుత్వ చీప్ వీప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య, నియోజకవర్గం ఇంచార్జీ భీంభరత్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

సూర్య
www.suryaa.com

సోమవారం
20 జనవరి 2025

## నీటి శుద్ధి ప్లాంట్ ఏర్పాటు చేసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్. టాస్క్ సి ఓ ఓ సుంకి రెడ్డి. రాఘువేందర్ రెడ్డి..




**వెల్దండ. మేజర్ న్యూస్ :** గత కొంతకాలంగా తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బంది పడుతుండడంతో స్థానికులు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్. టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. దృష్టికి తీసుకెళ్లారు ఆయన వెంటనే స్పందించి ప్రజల త్రాగునీటి అవసరార్థం. తన సొంతంగా. మూడు లక్షల రూపాయల మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి గ్రామస్తులకు ఉచిత త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించారు ఈ వాటర్ ప్లాంట్ ని ఆదివారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అంతకుముందు ఆయనకు గ్రామస్తులు డబ్బు వాయిద్యాలతో ఘనసాగతం పలికారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామంలో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన గ్రామస్తులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ నాయకులు. వెంకట్ రెడ్డి. రమేష్. దామోదర్ రెడ్డి. చెన్నయ్య గౌడ్. శ్రీను సాగర్. రమేష్ యాదవ్. కుమ్మరి రమేష్. ప్రభాకర్. శివరాజ్ గౌడ్. రమేష్ గౌడ్. శ్రీధర్. గోరేటి జంగయ్య. గణేష్. కృష్ణ. బాలరాజు. మురళి యాదవ్. మహేష్ ముదిరాజ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాము కాటుకు విద్యార్థిని మృతి

**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొల్లూరు గ్రామానికి చెందిన విద్యార్థిని పాము కాటుకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది.ఎస్.ఐ విక్రమ్ తెలిపిన వివరాలు ప్రకారం,కొల్లూరు గ్రామానికి చెందిన కావలి సుగుణ కూతురు శ్రీజ(17)సం.వయసు షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం షాద్ నగర్ ప్రభుత్వ బాలికల వసతిగృహంలో ఉంటూ చదువుతుంది.సంక్రాంతి పండుగ సందర్భంగా సెలవులపై సొంత ఊరుకు వచ్చింది.తన మేనమామ అగు కావాలి సాయిబాబా కాకర్జాల గ్రామానికి ఈనెల14వ,తేదీన తన తల్లి అన్నతో కలిసి వెళ్ళింది,అక్కడే ఈనెల17వ,తేదీన రాత్రి దాదాపు 10 గంటల సమయంలో తన ఎడమ కాలుకు గుర్తు తెలియని పాము కరిచినట్లు,శ్రీజ తన తల్లితో చెప్పింది.వెంటనే కార్ లో మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు అక్కడే శనివారం తెల్లవారుజామున చికిత్స పొందుతూ శ్రీజ మృతి చెందినట్లు తల్లి సుగుణ నవాబుపేట్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా,ఎస్సై విక్రమ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మల్దకల్ జడ్పీ హైస్కూల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం





**మల్దకల్ మేజర్ న్యూస్:** 1975 -76 లో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం మల్దకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. 1975- 76లో చదివిన పూర్వ విద్యార్థులు సమావేశం ఏర్పాటు చేసి వారికి బోధించిన గురువులను ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు గురువులు ప్రభావతి, జానకిరాములు, రామిరెడ్డి, కృష్ణారెడ్డి, సవరన్న, లక్ష్మన్నలు మాట్లాడితూ తమ శిష్యులు ఉన్నత స్థానంలో ఉండి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేయడం పట్ల అభినందించారు. ఈ సందర్భంగా పలువురు శిష్యులు మాట్లాడి తమ అనుభవాలు తెలిపారు. అనంతరం జడ్పీ హైస్కూల్ సైన్స్ ల్యాబ్ కు రూ.1.50 లక్ష విలువచేసే సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సురేష్ పూర్వ విద్యార్థులు నాగరాజు జనార్దన్ రెడ్డి బుచ్చిరెడ్డి రాజశేఖర్ గోపాల్ కాంతారెడ్డి గిరిజా కుమారి సంధ్యారాణి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ లో జిల్లాకు పథకాలు...



**మహబూబ్ నగర్ స్పోర్ట్స్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్స్ సంఘమా ఆధ్వర్యంలోని ఉస్మానియా యూనివర్సిటీలో ఆదివారం 35 సంవత్సరాల పైబడిన మాస్టర్స్ క్రీడాకారులకు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన మాస్టర్స్ అథ్లెటిక్స్ క్రీడాకారులు పాల్గొని వివిధ కేటగిరీలలో పథకాలు సాధించినట్లు మహబూబ్నగర్ జిల్లా మాస్టర్స్ అథలేటిక్స్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్ గౌడ్ పరశురాం లు తెలిపారు. పోటీలలో జిల్లా నుండి సుమారు 45 మంది 35 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వరకు మాస్టర్స్ అథలేట్ లు పాల్గొని క్రీడా నైపుణ్యాలను కనబరిచి జిల్లాకు వివిధ కేటగిరీలో పథకాలు సాధించినట్లు తెలిపారు. విజేతలకు మహబూబ్ నగర్ జిల్లా మాస్టర్స్ అథ్లెట్స్ సంఘం సభ్యులు అభినందించారు.

## 23వ వార్డులో ప్రధానమంత్రి మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి నాయకులు..



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ఈరోజు వనపర్తి మున్సిపాలిటీ 23వ వార్డు బిజెపి నాయకులు ఉందెకోటి ఆంజనేయులు స్వగృహంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు డి. నారాయణ మరియు రాష్ట్ర,జిల్లా మరియు పట్టణ నాయకులు వీక్షించడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు డి నారాయణ మాట్లాడుతూ స్వతంత్ర భారతంలో మునుపెన్నడూ లేని విధంగా దేశంలోని 120 కోట్ల మంది ప్రజల్లోని నూతన ఆలోచనలను ప్రధానమంత్రి పంచుకోవడంతోపాటు, పీఎంఓ కు పంపించే సలహాలు సూచనలను కార్యరూపంలోకి తీసుకురావడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2014 నవంబర్ 3న ప్రారంభించిన మన్ కీ బాత్ నేడు 118 వ ఎడిషన్ సందర్భంగా రాజ్యాంగ పుస్తకాలను చేతులు పట్టుకుని తిరుగుతున్న నకిలీ గాంధీలకు కనువిప్పు కలిగే విధంగా భారత రాజ్యాంగ స్ఫూర్తిని రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డా.బి.ఆర్ అంబేద్కర్,మొదటి రాష్ట్రపతి బాబు రాజేంద్ర ప్రసాద్, బిజెపి వ్యవస్థాపకులు డా.శ్యామా ప్రసాద్ ముఖర్జీ అభిప్రాయాలను తెలియజేయడం జరిగిందని అదేవిధంగా గత తొమ్మిది ఏళ్ల క్రితం ప్రారంభించిన స్టార్టప్ ఇండియా యోజన ద్వారా అనేక స్టార్టప్ లు రాష్ట్ర రాజధానులు మెట్రోపాలిటన్ కేంద్రాలు కాకుండా చిన్నచిన్న పట్టణాలు కూడా ఉన్నాయని అందులో 50% పైగా మహిళల యాజమానులుగా ఉన్నారని, దేశంలోని యువతి యువకులు వారి వారి ఆలోచనలను ఆచరణలోకి తీసుకువస్తే కేంద్ర ప్రభుత్వం వారికి ఆసరాగా ఉంటుందని భరోసా ఇచ్చారని దాంతో పాటు దేశంలో అనేక ప్రాంతాల్లో జరుగుతున్న నూతన సేవా కార్యక్రమాలను కొనియాడుతూ కేవలం నూతన ఆవిష్కరణలను ప్రజలతో పంచుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి.శ్రీశైలం రాష్ట్ర నాయకులు చిత్తారి ప్రభాకర్ యువ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరే మధు మన్ కీ బాత్ ఇన్చార్జి జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి %డ% మీడియా ఇన్చార్జి పెద్దిరాజు అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ ఎస్సీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు ఆగపోగు కుమార్ పట్టణ ఉపాధ్యక్షులు చిలుక లక్ష్మీనారాయణ యువ మోర్చా పట్టణ అధ్యక్షుడు ఎద్దుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గజారోహణ మహోత్సవం





**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో శ్రీ క్షీరలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. శ్రీ డాక్టర్ వృషభలింగేశ్వర శివయోగి మహాస్వామి ఆధ్వర్యంలో ఆదివారం స్వామి వారి 75 వ పుణ్యతిథి వజ్ర మహోత్సవం పురస్కరించుకొని స్వామి వారికి ప్రత్యేక మూర్తి పూజ, రుద్రాభిషేకం, మధ్యాహ్నం మహాగణారాధన కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం నాలుగు గంటలకు పలు రకాల పుష్పాలతో అలంకరించిన మహా గజారోహణ మహోత్సవంలో శ్రీ క్షీరలింగేశ్వరస్వామి వారి వెండి మూర్తి ఊరేగింపును డోళ్ళ వాద్యముల నాదాలు ,భక్తజనుల మధ్యన అంగరంగ వైభవోపేతంగా నిర్వహించారు. గజారోహణ ఊరేగింపు కన్నుల పండువగా ,అధిక సంఖ్యలో భక్తులు తిలకించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆనంతరం ఉత్సవాలు చివరి రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కృష్ణా నదిలో పుణ్య స్నానాలు ఆచరించి భక్తి శ్రద్ధలతో స్వామివారికి మొక్కులు చెల్లించి దర్శించుకున్నారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ఆలయ కమిటీ సభ్యులు, పరిసర గ్రామాల ప్రజలు,భక్తులు , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అబకాస్ పోటీలలో సత్తా చాటిన రేడియంట్ విద్యార్థులు




**మక్తల్ మేజర్ న్యూస్ :** అబకాస్ పోటీలలో రేడియంట్ విద్యార్థులు సత్తా చాటారని కరస్పాండెంట్ అంజిరెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ బాల్ రాజ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి మహబూబ్ నగర్ స్థాయి అబకాస్ పోటీలలో రేడియంట్ విద్యార్థులు సత్తా చాటారని. దీనిలో భాగంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయిలో జూనియర్ లెవెల్ 3 విభాగంలో పి. అనిల్ 4వ తరగతి ఒలింపియాడ్ మొదటి స్థానంలో నిలవగా, అదేవిధంగా స్టార్ జూనియర్ లెవెల్ 1 విభాగంలో సాయిబన్న 1వ తరగతి విద్యార్థి 2వ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య www.suryaa.com లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కొకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : ఊట్కూర్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757